## వెల్దుర్తిలో వర్షానికి.. కూలిన మట్టి మిద్దెలు

- రెండు చోట్ల కూలిన మట్టిమిద్దెలు,తప్పిన ప్రమాదం..
- రెండు ఇళ్లకు దాదాపు రూ.2లక్షల మేర ఆస్తినష్టం..



**వెల్దుర్తి, ఆగస్టు22, ప్రభాతవార్త**

వెల్దుర్తి పట్టణంలో గత రాత్రి ఎడతెరపి లేకుండా కురిసిన వర్షానికి 7వ వార్డు,13వ వార్డుల్లోని మట్టిమిద్దెలు కూలిపోయాయి. కొలంబావి వీధిలోని ఆదిలక్ష్మికి చెందిన మట్టి మిద్దె లోపలి గది, రైల్వేస్టేషన్ సమీపంలోని ఇబ్రహీంకి చెందిన ఇంటిలో మధ్య గది గురువారం తెల్లవారుజామున కుప్పకూలింది. అయితే ఈ రెండు ఇళ్లలోని వారు ఆ గదిలో కాకుండా వేరొక గదిలో నిద్రిస్తుండడంతో ప్రాణపాయం తప్పింది. ఆ రెండు కుటుంబాలకు దాదాపు రూ. 2లక్షలకు పైగా ఆస్తినష్టం సంభవించింది. ఆదిలక్ష్మి ఇంట్లో పై కప్పుకు ఉన్న దెంతలు విరిగి మట్టితో కూలగా వంటసామాగ్రి, ఆహార ధాన్యాలు, దుస్తులు బురదమయం అయ్యి దెబ్బతిన్నాయి. ఇక ఇబ్రహీం ఇంట్లో పైకప్పు మట్టిమిద్దె ఒక్కసారిగా కూలడంతో ఆగదిలో ఉన్న ఫ్రిజ్, వంట సామాగ్రితో పాటు పలు విలువైన వస్తువులు పూర్తిగా దెబ్బతిన్నాయి. నష్టపోయిన ఆ రెండు కుటుంబాల వారిని ప్రభుత్వం, అధికారులు ఆదుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.



## అమ్మ పేరుతో మొక్కలు నాటండి

మొక్కలు పెంచుదాం.. భావి తరాలకు ప్రాణవాయువునిద్దాం
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, ఆగస్టు 22, ప్రభాతవార్త :**

పర్యావరణ పరిరక్షణకు అందరూ నడుం బిగించాలని, ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్కను నాటాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపునిచ్చారు. గురువారం ఉదయం తల్లి పేరుతో మొక్క కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తన తల్లి పేరుతో మామిడి మొక్కను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏక్ పేడ్ మా కే నామ్ అనే కార్యక్రమాన్ని జాతీయ స్థాయిలో ప్రారంభించి సెప్టెంబర్ 2024 నాటికి 80 కోట్ల మొక్కలను, మార్చి 2025 నాటికి 140 కోట్ల మొక్కలను నాటాలని లక్ష్యంగా నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో ఈ రోజు లక్ష మొక్కలను నాటుతున్నామని కలెక్టర్ తెలిపారు. అమ్మ..మొక్క.. భూమాత.. మూడింటి మధ్య సారూప్యత ఉంటుందని, అమ్మ కుటుంబ మంతటినీ బాధ్యతగా సంరక్షిస్తే.. పర్యావరణంలోని జీవరాశులన్నింటి మనుగడకు మొక్కలు కీలకమని, పర్యావరణం అంతటినీ ఓపికతో భరించేది భూమాత అని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛమైన గాలి కలుషితం కాకుండా స్వచ్ఛంగా ఉండాలంటే ఖచ్చితంగా అధికంగా మొక్కలు నాటి భావి తరాలకు ప్రాణవాయువును అందించాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలోనూ, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణంలోనూ, వీలైన ప్రదేశాలలో ప్రతి ఒక్కరూ వారి తల్లుల పేరు మీద మొక్కలను నాటాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు..మొక్కలు నాటిన అనంతరం సంబంధిత ఫోటోలు మేరీ లైఫ్ పోర్టల్‌లో అప్లోడ్ చేసేందుకు కూడా అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డ్వామా పిడి అమర్నాథ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## నయనానందకరం... శ్రీ రాఘవేంద్రస్వామి మహా రథోత్సవం

- ఘనంగా ఉత్తరారాధన వేడుకలు
- స్వామివారికి హెలికాప్టర్‌తో పూలవర్షం
- వైభవంగా వసంతోత్సవం
- రంగులు చల్లుకొని భక్తిపరవశమైన భక్తులు
- భవిష్యవాణి వినిపించిన పీఠాధిపతి
- స్వామివారిని దర్శించుకున్న పలువురు నాయకులు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**మంత్రాలయం, ఆగస్టు 22, ప్రభాతవార్త:**

భక్తుల కోలాటాలు, గొరవయ్యల నృత్యాలు, హరిదాస కీర్తనలు, జయహో రాఘవేంద్ర అంటూ భక్తుల భక్తిపారవశ్యం మధ్య కొలిచేవారి కొంగుబంగారం శ్రీ రాఘవేంద్రస్వామి మహా రథోత్సవ వేడుకలు శనివారం మంత్రాలయంలో నయనానందకరంగా జరిగాయి. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో 353వ సప్త రాత్రోత్సవాలలో భాగంగా ఉత్తరారాధన వేడుకలు ఘనంగా చేశారు. శ్రీమఠంపీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా స్వామివారికి వేకువజామునుండే సుప్రభాతసేవ, నిర్మల విసర్జన సేవ, ఉత్సవ రాయర పాదపూజ, విశేష పంచామృతాభిషేకం, వేదవ్యాసుల పూజ, అలంకార సంతర్పణ, అష్టోదకం, కనకాభిషేకం, మహా మంగళ హారతి తదితర పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులను శ్రీమఠం నుండి సంస్కృత పాఠశాల వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి రంగులు చల్లుకొని వసంతోత్సవం నిర్వహించారు. ఉత్సవ మూర్తుల ప్రతిమను మహారథంపై ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పీఠాధిపతి మహారథంపై నుండి భక్తులకు అభివాదం చేశారు. అనంతరం భక్తులకు భవిష్య వాణి వినిపించారు.



శ్రీమఠం ముందుభాగంలో ఉన్న కారిడార్ నుండి ముఖద్వారం మీదుగా శ్రీ రాఘవేంద్రస్వామి సర్కిల్ వరకు జయహో రాఘవేంద్ర అంటూ శ్రీ రాఘవేంద్రస్వామి నామస్మరణ చేస్తూ మహా రథోత్సవం నిర్వహించారు. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు మైసూరు రాజావారు వడియార్‌తో కలిసి ప్రత్యేక హెలికాప్టర్‌తో మహారథంపై స్వామివారికి పూలవర్షం కురిపించారు. దీంతో భక్తులు భక్తిపారవశ్యంలో మునిగితేలారు. మహా రథోత్సవం తిలకించడానికి వివిధ ప్రాంతాలనుండి తరలివచ్చిన భక్తులకు శ్రీమఠం అధికారులు అన్నదానం, ఉచిత వైద్య సౌకర్యం, పార్కింగ్, తాగునీరు తదితర వసతులను కల్పించారు. ఈ మహా రథోత్సవంలో పలువురు రాజకీయ నాయకులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు. టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్, తదితరులు పాల్గొని పీఠాధిపతిచే ఫల, పుష్ప, మంత్రా క్షతలతో ఆశీర్వదించారు. ఎలాంటి అవాంఛనీయ



2లో

## సూదేపల్లిలో అప్పుల బాధతో..
### రైతు ఆత్మహత్య

**వెల్దుర్తి, ఆగస్టు22, ప్రభాతవార్త**

మండలంలోని సూదేపల్లి గ్రామంలో రైతు రామాంజనేయులు(34) అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల మేరకు ఆ రైతు తనకున్న ఒకటిన్నర ఎకరాల పొలంతో పాటు మరో 4 ఎకరాల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకొని సాగుచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గత 3 సంవత్సరాలుగా అనుకున్న మేర పంటలు పండక దిగుబడులు రాలేదు. ఈ సంవత్సరం తను ఆ పొలాల్లో వేసిన కంది, ఆముదం పంటలు సరిగా పండక నష్టాలు వచ్చాయి. ఇక పంటకోసం తెచ్చిన అప్పులు దాదాపు రూ. 9 లక్షలపై పైగా చేరుకున్నాయి. పంటలు పండక, అప్పులు పెరగడంతో అప్పులు ఏలా తీర్చాలో అంటూ ఆలోచిస్తూ తీవ్ర మనస్తాపానికి గురైన ఆ రైతు రామాంజనేయులు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని తనువు చాలించాడు. ఇతనికి భార్య రామలక్ష్మి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ యజమాని ఆత్మహత్య చేసుకొని మరణించడంతో ఆ కుటుంబం అనాథ అయ్యింది. మృతిచెందిన రైతు తండ్రి గిడ్డయ్య ఫిర్యాదు మేరకు వెల్దుర్తి ఎస్సై అశోక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## ఐదేళ్లుగా తెరుచుకోని పంచాయతీరాజ్.. సబ్‌డివిజన్ కార్యాలయం

- ఇటు వైపు చూడని అధికారులు ..!
- జీతాలు ఇక్కడ .. విధులు అక్కడ ..!!
- కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ .!!!
- అధికారుల పనితీరుపై డిప్యూటీ సి.ఎంకు ఫిర్యాదుకు సిద్ధం అవుతున్న సర్పంచ్‌లు

**కోడుమూరు, ఆగష్టు 22, ప్రభాతవార్త :**

నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరులో ఏర్పాటు చేసిన పంచాయతీరాజ్ శాఖ సబ్‌డివిజన్ కార్యాలయం గత ఐదేళ్లుగా తెరుచుకోక పోవడం గమనార్హం. అయితే ఇక్కడ పనిచేసే డి.ఇ స్థాయి అధికారి నుంచి అటెండర్ స్థాయి వరకు ఉన్న ఉద్యోగుల సైతం ఇక్కడి కార్యాలయంలో విధులు నిర్వహించక పోవడం శోచనీయం. అయితే ఇక్కడ పనిచేసే అధికారులంతా జిల్లా స్థాయి పంచాయతీరాజ్ శాఖలోని పి.ఆర్.ఐలో విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. అంతే గాక వారంతా విధులు కర్నూలులో నిర్వహిస్తూ వారంతా కోడుమూరులో పనిచేస్తున్నట్లు జీతాలు తీసుకోవడం గమనార్హం. ఇలా ఇక్కడ పనిచేయాల్సిన అధికారులంతా కర్నూలులో పనిచేయడం వల్ల కోడుమూరు సబ్‌డివిజన్ పరిధిలోని జరగాల్సిన అభివృద్ధి పనులు నిల్చి పోయ్యాయని ఆయా గ్రామాల పంచాయితీ పాలక వర్గాల సభ్యులు ఆరోపిస్తున్నారు. గత ఐదేళ్లుగా కార్యాలయం మూతపడడంతో ఆయా గ్రామాలల్లో పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేశాయి. గ్రామ స్థాయిలో చేపట్టే పలు అభివృద్ధి పనులపై ప్రతి ఏటా ప్రతిపాదనలు తయారు చేసి వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాల్సి ఉంది. అయితే ఈ కార్యాలయం నిరవదికంగా మూతపడడంతో సబ్‌డివిజన్ పరిధిలోని ఆయా గ్రామాల అభివృద్ధి పనులు నిల్చి పోయ్యాయి. అంతే గాక ఆయా గ్రామాలకు వెళ్లే రహదారులు అన్ని అద్వాన్నంగా మారాయి. ఆ రహదారుల మార్గాన కంపచెట్లను తొలగించాల్సిన పనులు కూడా జరుగడం లేదు. ఈ పనులు చేయాల్సిన కింది స్థాయి ఉద్యోగులు చేయాల్సి ఉండగా, సబ్‌డివిజన్ స్థాయి అధికారులే సబ్‌డివిజన్ కార్యాలయం రాక పోతే తామెందుకు కార్యాలయంకు రావాలి అనే దోరణిలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఆయా గ్రామాల పంచాయితీ పాలక వర్గం సబ్‌డివిజన్ కార్యాలయంకు రావడం లేదు. ఈ విషయంపై అనేక సార్లు మండల కేంద్రంలో ప్రతి మూడు నెలల ఒక సారి జరిగే మండల సర్వసభ్య సమావేశంలో మండల సభ్యులంతా కోడుమూరు సబ్‌డివిజన్ కార్యాలయంను తెరిపించాలని అనేక సార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు.

**కోడుమూరు పి.ఆర్ సబ్‌డివిజన్ అధికారుల పనితీరుపై డిప్యూటీ సి.ఎం పవన్ కళ్యాణ్‌కు ఫిర్యాదు :** గత ఐదేళ్లుగా కోడుమూరు పంచాయతీరాజ్ శాఖ సబ్‌డివిజన్ కార్యాలయంను మూత పడేటట్లుగా చేసిన అధికారుల పనితీరుపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు కోడుమూరు సబ్‌డివిజన్ కార్యాలయం పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు కోడుమూరు మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ భాగ్యరత్న తెలిపారు. ఈ విషయంపై ఆయా మండలాల సర్పంచ్‌లతో కలిసి మంత్రి దృష్టికి తీసుకుపోయేందుకు సిద్ధం అవుతున్నామన్నారు. నియోజకవర్గం కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యాలయంలో అధికారులు పనిచేయక పోతే ఇక్కడ కార్యాలయంను ఎందుకు ఏర్పాటు చేశారని వారు ప్రశ్నిస్తున్నారు.

**కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ :** గత ఐదేళ్లుగా కోడుమూరు పి.ఆర్ సబ్‌డివిజన్ కార్యాలయం మూత పడినా .. ఈ విషయం జిల్లా కేంద్రంకు ఇంత వరకు తెలియక పోవడం గమనార్హం. ఇలా కావడానికి పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక పోవడం వల్లే ఇక్కడి కార్యాలయం మూతపడిందని ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఆరోపిస్తున్నారు.



## రూ.326 కు టన్ను ఇసుక..

: సి.బెళగల్ మండలంలో 5 డీసిల్టింగ్ పాయింట్లు
: నిర్ణయించిన ధర ప్రకారమే వాహనదారుల ఇసుక రవాణా
: సెప్టెంబర్ ll నుండి న్యూ సాండ్ పాలసీ
: ఆన్లైన్ బుకింగ్ వెసులుబాటు కల్పించే విధంగా ప్రభుత్వ చర్యలు
కలెక్టర్ రంజిత్ బాషా, ఎస్పీ బిందుమాదవ్ ప్రెస్‌మీట్

**కర్నూలు, ఆగస్టు 22 ప్రభాతవార్త :** జిల్లాలో ఆగస్టు 23 వ తేది నుండి టన్ను ఇసుక రూ.326కే ప్రజలకు అందుబాటులోకి రానుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఇసుక, ఇతర అంశాలపై ఎస్పీ జి.బిందు మాధవ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని పటిష్టంగా అమలు చేస్తోందన్నారు.. ప్రస్తుతం గుడికంబాలి స్టాక్ పాయింట్ నుండి ఇసుకను అందించడం జరుగుతోందన్నారు.. ఇకపై సి.బెళగల్ మండలంలోని ఐదు డీసిల్టింగ్ పాయింట్ల ద్వారా ప్రజలకు ఇసుక అందుబాటులోకి రానుందన్నారు.. ఈ రోజే ఐదు డీసిల్టింగ్ పాయింట్లకు అనుమతులు వచ్చాయని, గురువారం నుండి ప్రజలకు ఇసుకను అందుబాటులోకి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు..ఇసుక ధరను కూడా తగ్గించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో టన్ను ఇసుక ధర 335 రూపాయలు ఉండగా ప్రస్తుతం అందులో 9 రూపాయలు తగ్గించి, టన్ను ఇసుక ధరను 326 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఇసుక ఉచితంగానే ఇవ్వడం జరుగుతోందని, ఇసుక తవ్వకం, లోడింగ్, సీనరేజ్, జీఎస్టీ లకు మాత్రమే రూ. 326 లు చెల్లించాల్సి ఉంటుందన్నారు.. అదే విధంగా ఇసుక ట్రాన్స్పోర్టేషన్ చేసేందుకు వాహనాలకు ఎక్కువ ధరలకు చెల్లించకుండా వాహనదారులతో మాట్లాడి రవాణా ధరలను ఫిక్స్ చేయడం జరిగిందన్నారు.. ఈ ధరలకే రవాణా చేయాలని, అధిక ధరలతో ట్రాన్స్పోర్ట్ చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ట్రాన్స్పోర్టేషన్ కి సంబంధించి 20 కిలోమీటర్ల వరకు ట్రాక్టర్ కి 1400 రూపాయలు, 6 టైర్లు ఉన్న లారీకి 2 వేల రూపాయలు, 10 టైర్లు ఉన్న లారీకి 3,600 రూపాయలు, 12 టైర్లు ఉన్న లారీకి 3,840 రూపాయలు, 16 టైర్లు ఉన్న లారీకి 4,480 రూపాయలు ధరలు నిర్ణయించడం జరిగిందని, 20 కిలోమీటర్ల పైన ప్రతి కిలోమీటర్ కి 8 రూపాయలను చెల్లించేందుకు నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రతి చెక్ పోస్ట్ వద్ద 5 శాఖలతో కూడిన అధికారులతో టీమ్ లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇసుకను అక్రమంగా తరలిస్తే డిస్ట్రిక్ట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004256042 కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని, వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ -2025

స్పెషల్ సమ్మ రీ రివిజన్ కు ప్రజలు సహకరించాలి ఓటర్ల జాబితా కు సంబంధించిన స్పెషల్ సమ్మరీ రివిజన్ -2025 ప్రక్రియ ఈ నెల 20 వ తేది నుండి జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. బూత్ లెవెల్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి వెరిఫికేషన్ కి వెళ్తున్నారని, బిఎల్వో లు ఇళ్ల వద్దకు వచ్చినపుడు ఓటర్ల జాబితా సవరణకు సహకరించాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. యువ ఓటర్లు నమోదు చేసుకోవాలన్నా, మార్పులు, చేర్పులు చేసుకోవాలన్నా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఆగస్టు 20 వ తేది నుండి అక్టోబర్ 18 వ తేది వరకు ఇంటింటి పరిశీలన జరుగుతుందని, అక్టోబర్ 19 నుండి క్లెయిమ్ లు, అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, 2025వ సంవత్సరం జనవరి 6వ తేది నాడు ఓటర్ల తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు.

## శ్రీశైలందేవస్థానం నూతన ఈఓగా లవన్న...?

: మల్లన్న క్షేత్ర అభివృద్ధి ఇక పరుగులే...!

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు22, ప్రభాతవార్త**

అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంకు ఏపి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అయాశాఖల బదిలీల నేపథ్యాంలో నూతన ఈఓ గా సుదనకుంట లవన్న భాధ్యతలను చేపట్టనున్నారు...? ఈయన ప్రస్తుతం నెల్లూరు జిల్లాల్లో డిఆర్ఓగా విధులను నిర్వర్తించడం జరుగుతుంది. గతంలో ఈయన దేవస్థానంకు 2021వ సంవత్సరం ఆగస్టు 26వ తేదిన 67వ ఈఓగా బాధ్యతను స్వీకరించడం జరిగింది. కాగా భాధ్యలను స్వీకరించినప్పటి నుండి క్షేత్రపాలన, అబివృద్ధిపై దృష్టిసారించి సాహాసోపేతమైన నిర్ణయాలు తీసుకోని భక్తులకు దర్శనం టికేట్లు ఆన్‌లైన్ విధానం, క్షేత్ర మాడవీధుల సుందరీకరణకు దుఖాణాల తొలగింపు, దేవస్థానం, అటవిశాఖల మధ్య ఎన్నో ఎండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూవివాదం పరిస్కారం, దుఖాణాల కేటాయింపుల్లో ముందడుగు, క్షేత్రంలో పేరుకుపోయిన దుఖాణాల బాడుగలను వస్సూళ్లు చేసి మల్లన్నకు ఆదాయం సమకూర్చుడం, క్షేత్ర అభివృద్దికి మాస్టర్‌ప్లాన్ అమలుకు వ్యూహరచన చేయడం, దేవస్థానంకు పలు 7 విబాగాల్లో హెచ్.వై.ఎం. దృవికరణ సంస్థ ప్రతినిధుల బృందం ఐ.ఎస్.ఓ దృవికరణలు అందించడం తదితర వంటి కార్యక్రమాలను చేప్పట్టి క్షేత్రవైభవం నలుదిశలా చాటేందుకు కృషి సల్పడం జరిగింది. అదే విధంగా పాలనపరమైన అంశాలల్లో కూడా ఎన్నో ఒడుదుడుకులు, విమర్శలు కూడా ఎదుర్కోన్న సంఘటనలు కూడా ఉన్నాయి. ఈక్రమంలోనే మరోమారు ఈఓగా లవన్న భాధ్యతలను చేప్పటితే క్షేత్ర అభివృద్ధికి గతంలో రూపకల్పన చేసిన పనులన్ని ఇక పరుగులు పెడుతాయని క్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం శ్రీశైలదేవస్థానం అబివృద్ధిపై దృష్టిసారించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే దేవస్థానం అబివృద్ధికి పాటుపడే వారిని కార్యనిర్వహణాదికారిగా నియమిస్తే బాగుటుందన్న అలోచనలో కూడా కసరత్తు జరిగిందని విశ్వసనీయ సమాచారం. క్షేత్ర అబివృద్ధికి ఆ శ్రీశైల మల్లన్న ఈఓగా లవన్నకు ఆశీస్సులు మెండుగా ఉన్నట్లేనన్న చర్చా జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం శ్రీశైలదేవస్థానంకు నూతన ఈఓగా లవన్నకు ఉత్తర్వులు అధికారికంగా జారిచేస్తే భాధ్యలను స్వీకరించేందుకు సన్నద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.



## దంచికొట్టిన.. వర్షం

- ఉగ్రరూపముదాల్చిన కుందూనది, వాగులు వంకలు
- మినుము పెసర పంటలకు అపార నష్టం
- నంద్యాల నుండి లింగాల మీదుగా రాక పోకలు బంద్



**నంద్యాల, ఆగస్టు 22, ప్రభాతవార్తప్రతినిధి**

జిల్లా వ్యాప్తంగా బుదవారము రాత్రలి ప్రొద్దు పోయిన పిదప అర్ధరాత్రి వర్షము దంచి కొట్టింది. దీనికి నంద్యాల జిల్లాలో ఉన్న వాగులు, వంకలు, కుందూనది ఉగ్రరూపము దాల్చడము జరిగింది. లింగాల వల్లంపాడు గ్రామాల మధ్య ఉన్న కప్పలవాగు ఉధృతంగా ప్రవమించడముతో రాక పోకలకు అంతరాయం ఏర్పడింది. జిల్లా వ్యాప్తంగ ఖగత రెండు రోజుల నుండి వర్షాలు కురుస్తునే ఉన్నాయి. దీనితో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన మినుము, పెసర పంటలకు అపార నష్టము వాటిల్లింది. ప్రస్తుము ఈ పంటు పూత, పింజ దశలో ఉన్నాయి. రెండు రోజులుగా వర్షాలు కురుస్తుందడముతో ఈ పంటలకు సంబందించిన పూత పింజ రాలి పోయింది. దీనితో రైతులు లబోదిబో అంటున్నారు. అలాగే రైతులు సాగు చేసిన కంవది పత్తి పంట పొలాల్లో నీరు నిల్వ ఉండటముతో ఈపంట పొలాలురంగు మారుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా బుదవారమ కురిసిన వర్షము వివరాలు మహానందిలో 90.2 యంయం, కురువగా నందికొట్కూరులో 63.2యంయం, మిడుతూరులో 52.6యంయం, దొర్నిపాడులో 41.2 యంయం, ఉయ్యాలవాడలో 40.8 యంయం, బేతంచెర్లలో 38.2 యంయం, గోస్పాడులో 37.4 యంయం, నంద్యాలలో 29.8 యంయం, బనగానలపల్లెలో 22,00 యంయం, కోవెలకుంట్ల 20.00 యంయం నమోదు అయింది. ముందే వర్షాలు అదికమై ఇబ్బందులు పడుతున్న తరుణంలో రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండముతో రైతులు ఇబ్బంది పడుతున్నారు.



## శ్రీశైలం మల్లన్న హుండి ఆదాయం రూ.3.22 కోట్లు

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు22, ప్రభాతవార్త**

శ్రీశైలం మల్లన్నక్షేత్రం హుండి లెక్కింపులు గురువారంనాడు జరిగాయి. ఈక్రమంలోనే హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.3,22,53,862/-ల నగదు రాబడిగా లబించింది. కాగా ఆలయ హుండిల రాబాడిని భక్తులు గత 20రోజుల్లో సమర్పించడం జరిగింది. అదేవిధంగా ఈ హుండిలో 150గ్రాముల,100 మిల్లిగ్రాముల బంగారం, 5కేజిల,250గ్రాముల వెండి లబించింది. అదే విధంగా 746-యుఎస్ఏ డాలర్లు, 20-యురోలు, 1-మలేషియా రింగిట్స్,125-కెనాడా డాలర్లు, 70-యుకె పౌండ్స్, 26-సింగపూర్ డాలర్లు, 50-యూ.ఏ.ఈ ధిర్హమ్స్, 2-ఖతార్ రియాల్స్, 1-ఓమన్ రియాల్స్, 50-అస్ట్రేలియా డాలర్లు, మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండిల లెక్కింపులో లబించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేప్పట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈఓ డి.పెద్దిరాజు, డిఈఓ రమణమ్మ, పలువురు శాఖాధిపతులు, ఆయా విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు పాల్గోన్నారు.



# బయో మందులు లక్షల్లో వ్యాపారం

- అవగాహనలేక మోసపోతున్న రైతులు
- ఫర్టిలైజర్స్ యజమానులకు బయో ఏజెన్సీ వారు ఫారిన్ ట్రిప్ ఆఫర్లు



**ఆలూరు రూరల్, ఆగస్టు22, ప్రభాతవార్త:** ఆలూరు నియోజకవర్గంలో రైతులు రాణించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపడుతుంది. అభివృద్ధి సాధించాలనే సంకల్పంతో అనేక పథకాలు ప్రవేశపెట్టింది. క్షేత్రస్థాయిలో రైతులు పండిస్తున్న పంటలకు ఎలాంటి మందులు పిచికారి చేయాలన్న దాని పై అవగాహన కల్పించడంలో వ్యవసాయాధికారులు విఫలమయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పశ్చిమ ప్రాంతమైనటువంటి హోళగుంద, హాలహర్వి తదితర మండలాల్లో రైతులు పత్తి, వరి, మిరప తదితర పంటలకు వేసే పురుగుల మందుల పై అవగాహన కల్పించడంలో వ్యవసాయాధికారులు శ్రద్ధ చూపడంలేదు. దీనికి కారణం వ్యవసాయాధికారులు మరియు ఫర్టిలైజర్స్ ఏజెన్సీలు సిండికేట్‌గా మారి రైతులను నట్టేట ముంచుతునా న్నరంటూ సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ కర్నూలు జిల్లా నాయకులు బోయ మునిస్వామి ఆరోపించారు. మునిస్వామి మాట్లాడుతూ ఫర్టిలైజర్స్ యజమానులు రైతులకు ఎరువులను అప్పుగా ఇస్తూ పంట వచ్చే సమయానికి పిచికారి మందులు తమ దగ్గరే తీసుకోవాలని రైతులకు హుకుం జారీ చేస్తున్నరన్నారు. రైతులకు గత్యంతరం లేక ఫర్టిలైజర్స్ యజమానులు ఇచ్చిన పిచికారి మందులను వాడుతుండడంతో రైతులకు ఎలాంటి ప్రయోజనం జరగడంలేదని మునిస్వామి ఆరోపిస్తున్నారు. అదికాక రైతులకు ఏ కంపెనీ ఎరువులు ఇస్తున్నారో మరియు ఏ కంపెనీ పిచికారి మందులు ఇస్తున్నారో అర్థంకాక అయోమయంలో రైతులు ఉన్నారన్నారు. ఈ మందులకు ఎలాంటి జీఎస్టీ బిల్లు లేకుండా కేవలం తెల్లపేపర్ మీద రాసిస్తున్నరన్నారు. ఒకవేళ పంట నష్టం జరిగితే నష్టపరిహారం అడగడానికి ఫర్టిలైజర్స్ యజమానుల వద్దకు రైతులు వెళితే ముందుగా మేం ఇచ్చిన అప్పును కట్టమని హుకుం జారీ చేస్తున్నరన్నారు. ఇక్కడ రూ.1400లకు దొరికే యూరియా పక్కనే ఉన్నటువంటి కర్ణాటకలో రూ.3వేలకు బ్లాక్‌లో అమ్ముతుండడంతో ఇక్కడ ఉండే రైతులకు నాసిరకం యూరియా అందిస్తున్నారంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నయనానందకరం...
# శ్రీ రాఘవేంద్రస్వామి మహా రథోత్సవం



**(మొదటి పేజీ తరువాయి ) :** సంఘనటలు జరుగకుండా సిఐ పుల్లెం రామాంజులు, ఎస్ఐ నాయక్ ఆధ్వర్యం లో బందోబస్తు ఏర్పాటు చేశారు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు: శ్రీ రాఘవేంద్రస్వామి 353వ సప్త రాత్రోత్సవాల్లో భాగంగా శ్రీమఠంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్ర మాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా ధార్వాడ్ పట్టణానికి చెందిన పండిట్ వెంకటేష్ కుమార్ చేసిన హిందుస్థాన్ సంగీతం భక్తులను ఆకట్టుకుంది. బెంగళూరు పట్టణానికి ప్రభాత్ కళావిదరు చెందిన చేసిన నృత్యనాటకం భక్తులను ఎంతో అలరించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పండితకేసరి రాజా ఎస్ గిరియాచార్, ఏఏఓ మాధవశెట్టి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్‌జోషి, అసి స్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్‌ఓ వ్యాసరాజాచారి. ద్వారపాలక అనంతస్వామి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# హోళగుంద మండలంలో మెగాస్టార్ చిరంజీవి 69వ జన్మదిన వేడుకలు



- ప్రభుత్వ ఆసుప్రతిలో కేక్ కటింగ్ - పేషెంట్లకు పండ్లు బ్రెడ్లు పంపిణీ

**ఆలూరు రూరల్, ఆగస్టు22, ప్రభాతవార్త:** హోళగుందలో మెగాస్టార్ చిరంజీవి 69వ జన్మదిన వేడుకల సందర్భంగా చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్ కేక్ కట్ చేసి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని మెగాస్టార్ వందయేళ్లు వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హోళగుంద ప్రభుత్వాసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు, పేషెంట్లకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్, సర్పంచ్ తనయుడు పంపాపతి, ఆలూరు వార్త విలేఖరి విరుపాక్షి, రవికాంత్, బీజేపీ నాయకుడు జాంటి తయారీ, మెగాపవర్ ఫ్యాన్స్ పాల్గొన్నారు.

# నేడు గ్రామపంచాయతీల్లో గ్రామసభలు

**నంద్యాల టెక్కె, 22 ఆగష్టు, ప్రభాతవార్త:** నంద్యాల మండల పరిధిలోని గ్రామ పంచాయతీల్లో శుక్రవారం గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సుగుణ శ్రీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గ్రామసభల్లో 2024-25 సంవత్సరానికి సంబంధించి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద చేపట్టే పనులతో పాటు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, తాగునీరు సరఫరా సీసీ రోడ్లు, మురుగుకాల్వలు తదితర అభివృద్ధి పనుల కోసం ప్రణాళికలు రూపొందించుకుని గ్రామస్తుల సమక్షంలో ఆమోదించడం జరుగుతుందన్నారు. గ్రామ సర్పంచు అధ్యక్షతన జరిగే గ్రామసభల్లో తహశీల్దారు, ఈఓఆర్‌డీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొంటారని ఎంపీడీఓ తెలిపారు.

# అడవి మృగాల కోసం అక్రమ విద్యుత్ పెడితే కఠినచర్యలు



**కొత్తపల్లి, ఆగష్టు 22, ప్రభాతవార్తః** అడవి మృగాల కోసం వేటగాళ్లు అక్రమ విద్యుత్‌ను పెడితే కఠిన చర్యలు తప్పవని ఆత్మకూరు ఏఈ అబ్దుల్లా అబిత్ హెచ్చరించారు. ఆయన గురువారం తెల్లవారుజామున శివపురం ఫిడర్ పరిధిలో పరిశీలించగా బట్టువారిపల్లి సమీపంలో మొక్కజొన్న పొలంలో దుండగులు పెట్టిన విద్యుత్ ఉచ్చులను స్వాధీనం చేసుకున్నారు. వేటగాళ్లు అడవి మృగాల కోసం విద్యుత్ ఉచ్చులు పెట్టడంతో విద్యుత్ సరఫరాలో సమస్యలు వస్తున్నాయన్నారు. అలా విద్యుత్ ఉచ్చులు పెడితే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. దీనిపై పోలీస్, అటవీ అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

# దత్తాత్రేయ స్వామివారికి విశేషపూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు22, ప్రభాతవార్త**

లోక కల్యాణం కోస ం శ్రీశైలక్షేత్రంలో గురువారంనాడు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకోని ఉన్న శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు నిర్వహించబడ్డాయి. ప్రతి గురువారం దేవస్థానం(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది. ఈ పజ కార్యక్రమం నిరి ్వఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేష పూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు, ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయులు వారికి ఎంతో దగ్గర సంబందం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపసు ్స చేసారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

# మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**బనగానపల్లె, ఆగస్టు22, ప్రభాతవార్త:** నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని నందివర్గం గ్రామంలో మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య గురువారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన గద్దల సుబ్బారావు అనే వ్యక్తి మద్యం విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు అతని పట్టుకుని 10 క్వార్టర్ బాటిల్స్ సీజ్ చేసి అతన్ని అరెస్ట్‌చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# అన్నదాన వితరణ పథకానికి దాతలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు22, ప్రభాతవార్త**

శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్యర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు గురువారంనాడు ప్రకాశం జిల్లా చీమకుర్తి వాస్తవ్యులు పి.శేషగిరిరావు కుటుంబ సభ్యులు రూ.1,01,116/-ల విరాళంను. అదే విధంగా గుంతకల్ వాస్తవ్యులు బి.పునీత్‌కుమార్ కుటుంబ సభ్యులు రూ.1,00,116/-ల విరాళమును ఇరువురు దాతలు విడివిడిగా దేవస్థానం పర్యవేక్షకురాలు టి.హిమబిందుకు అందజేసారు. విరాళం అందజేసిన దాతలకు దేవస్థానం తరుపున దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

# జాతీయస్థాయి కరాటే పోటీల్లో మోడల్ స్కూల్ విద్యార్థి ప్రతిభ



**బనగానపల్లెరూరల్, ఆగస్టు22, ప్రభాతవార్త:** జాతీయస్థాయి కరాటే పోటీల్లో బనగానపల్లె మోడల్ స్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి కొడితం సాయి చరణ్‌తేజ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ రామలక్ష్మి పేర్కొన్నారు. ఈ మేరకు ఈనెల 15 నుండి 18వ తేది వరకు హర్యానా రాష్ట్రం చండీఘడ్‌లో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరుపున 30 మంది పాల్గొనగా అందులో వారి వారి విభాగాల్లో 6 మంది క్రీడాకారులు విజయం సాధించారు. ఇందులో భాగంగానే బనగానపల్లె ఏపీ మోడల్ స్కూల్ తరుపున పదవ తరగతి చదువుతున్న కొడితం సాయి చరణ్‌తేజ క్యాడేట్ 14,15 మైనస్ 52కేజిల కుమితే విభాగంలో బంగారు పతకం సాధించారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.రామలక్ష్మి, పీడీ సిరాజున్, అమిరూన్‌తోపాటు ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జెన్‌స్పోర్ట్స్ అండ్ ఆర్ట్స్ అకాడమిక్ కోచ్ కళ్యాణ్‌బాబు, కరాటే బాషా, రఫి తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథరావు మృతికి బీసీ రాజారెడ్డి సంతాపం

**బనగానపల్లెరూరల్, ఆగస్టు22, ప్రభాతవార్త:**

బనగానపల్లె పట్టణంలోని స్థానిక రంగరాజుపేటకు చెందిన రఘునాథ రావు(తోపుడుబండ్ల మహారాజ్)(64) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం సాయంకాలం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి గురువారం ఉదయం రంగరాజు పేటకు చేరుకుని రఘునాథరావు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. బీసీ రాజారెడ్డి వెంట కాలనీవాసులు తదితరులు ఉన్నారు.



# ఎరువుల దుకాణాల తనిఖీ



**నంద్యాల టెక్కె, 22 ఆగష్టు, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో ఎరువులు, పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయాధికారి ఇ.ప్రసాదరావుతో కలిసి జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బైసాని ట్రేడర్స్, గోళ్ల వెంకట నారాయణశెట్టి దుకాణాల్లోని రికార్డులు, రిజిస్టర్, బిల్‌బుక్స్, స్టాక్ వివరాలను పరిశీలించి సరైన పత్రాలు లేనందున రూ.8.4లక్షలు విలువ చేసే ఫర్టిలైజర్స్‌ను నిలుపుదల చేశారు. అనంతరం జిల్లా వ్యవసాయాధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ ఎరువుల దుకాణాల యజమానులు రైతులకు ఎరువుల కొరత లేకుండా సక్రమంగా సరఫరా చేయాలని, రైతులు కొనుగోలు చేసిన ఎరువులు, పురుగుమందులకు దుకాణాదారులు తప్పక బిల్లు ఇవ్వాలన్నారు. అలాగే దుకాణ యజమానులు రిజిస్టర్, స్టాక్ వివరాలు తెలిపే బోర్డులను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**వెల్దుర్తి, ఆగస్టు22, ప్రభాతవార్త**

వెల్దుర్తి సమీపంలోని జాతీయ రహదారిలో విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వంశీకృష్ణ నాయక్ అనే వ్యక్తి గాయపడ్డారు. డోన్‌కు చెందిన ఇతను కర్నూలుకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వెనుక నుంచి మరో బైక్ ఢీకొట్టగా గాయాల పాలయ్యాడు. ఇతన్ని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# జ్యోతిరావు పూలే పాఠశాలకు సొంత భవనం నిర్మించాలి



**వెల్దుర్తి, ఆగస్టు22, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని ప్రైవేట్ భవనంలో నిర్వహిస్తున్న మహాత్మ గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాల ఆవరణలో రాత్రి కురిసిన వర్షాని కి వాన నీరు వచ్చి నిల్వ ఉండి రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎస్ఎంసి కమిటీ అధ్యక్షులు సురేంద్ర గురువారం తెలిపారు. చిన్నపాటి వంక లాగా వాన నీరు ప్రవహిస్తుంది. విద్యార్థినీల తల్లితండ్రులు సైతం తమ పిల్లలకు సొంత భవనం ఏర్పాటుచేయాలని కోరుతున్నారు. ఇటీవల జిల్లాకలెక్టర్ రంజిత్‌బాష, పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబుకు సిపిఐ నాయకులు సైతం వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

# ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదాం....

- ఆర్డిప్ సభ్యులు




**ఆదోనిటౌన్, ఆగస్టు22, ప్రభాతవార్త;** ఏఏఆర్‌డీఐపీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మీకు తెలుసా హెచ్‌ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం ఆదోని పట్టణంలోని హవన్నపేట యూపీహెచ్‌సీలో చేపట్టారు. లారీ డ్రైవర్ అసోసియేషన్‌లో మీకు తెలుసా...? హెచ్‌ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని ఆర్డిప్ సంస్థ వారు చేపట్టారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజంర మాలిక్ మాట్లాడుతూ హెచ్‌ఐవీ ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్‌ఐవీ ఎయిడ్స రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఎయిడ్స వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్నచూపు లేకుండా ఎలా సమాజంలో కలిసి జీవించాలన్న విషయాలను వివరించారు. హెచ్‌ఐవీ ఎయిడ్స , క్షయవ్యాధి సంబంధం గురించి సుఖ వ్యాధులు, చికిత్స గురించి కాండం యొక్క ఉపయోగాలను తెలియజేశారు. హెచ్‌ఐవీ ఎయిడ్స యాక్ట్ 2017 ఏఆర్టీ మందులు, టోల్ ఫ్రీ నంబర్ 1097 గూరించి అందరికీ తెలియజేశారు. ఎయిడ్స్ మహమ్మారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హవన్నపేట యూపీహెచ్‌సీ డాక్టర షహనాజ్బపేగం, ఆర్డిప్ స్టాఫ్ ఏఎన్ఎం అనిత, ఓఆర్‌డబ్ల్యూబి సావిత్రి, బి.వెంకటేష్, ఎం.తులసి, ఓఆర్‌డబ్ల్యూ పాల్గొన్నారు.

# బెలుంశింగవరంలో పొలంబడిలో పాల్గొన్న ఏవో భూమా జ్యోతి

**కొలిమిగుండ్ల, ఆగస్టు22, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుంశింగవరం గ్రామంలో గురువారం జరిగిన పొలంబడి కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి భూమా జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు వరినార్లు వేయాల్సిన పద్ధతులు, విత్తన శుద్ధి చేయాల్సిన విధానం తదితర అనేక అంశాల పై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు నూతన వ్యవసాయ పద్ధతులను అలవర్చుకుని అధిక దిగుబడి సాధించడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, వి.ఏ.ఏ.చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన రీతిలో మెరుగైన సర్వీసులు అందించాలి

**– అవినీతి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు**
**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల,ఆగస్టు 22,ప్రభాతవార్త:** రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సర్వీసులు అంధిస్తే గ్రీవెన్స్ తగ్గుతాయని ఈ మేరకు రెవెన్యూ అధికారులు అవినీతికి అస్కారం లేకుండా చిత్తశుద్దితో పని చేయాలని జిల్లాల కలెక్టర్ జి.రాజకుమారి గణియా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో రెవెన్యూ అంశాలలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మ్యుటేషన్ భూ ఆక్రమణలకు సంభంధించి అనేక ఫిర్యాదులు వస్తున్నాయని, స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వకుండా వెబ్‌లాండ్‌లో నమోదు చేయకుండా, ల్యాండ్ లిటికేషన్‌లో ఉంచి అక్రమాలకు పాల్పడినట్లు వెల్లడి అయితే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో 32 వేల ఎకరాల అసైన్డ్ భూములు మరో 32 వేల ఎకరాలు ఇనాం భూములను విదివిధానాలు అవలంభించకుండా డిపట్టా ఇచ్చారని, వి.ఆర్వో, పంచాయితీ సెక్రటరీ పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చినట్లు అయితే సంభంధిత చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కేంద్రంగా ఏర్పడి రెండున్నర సంవత్సరాలు అయినప్పటికి కర్నూలు నుండాఇ ఇంకా భూ రికార్డులు తెప్పించుకోలేదేని ఈ నెల 23లోగా రికార్డులన్ని తెప్పించుకొవాలని కలెక్టర్ ఏవో ను ఆదేశించారు. అన్ని తహసిల్దార్ కార్యాలయాలలోని రికార్డు రూములను తాను పర్యవేక్షిస్తానని క్రమ పద్దతిలో రికార్డులు ఉండాలన్నారు. ఏపి సేవా సర్వీసులకు సంభంధించి 24 గంటలు, 48 గంటలు, 72 గంటల్లో పరిష్కారించే సమస్యలను నిర్ణీత గడువులోగా సర్వీసులు అంధిస్తే పిజిఆర్ఎస్‌కు గ్రీవెన్స్ తగ్గుతాయన్నారు. విఆర్వో, ఆర్.ఐ.డిప్యూటి తహసిల్దార్ తదితర సిబ్బంది వద్ద పెండింగ్‌లో వుంచకుండా నిర్ణీత గడువులోగా పరిష్కారించాలన్నారు. ఏపి సేవ పోర్టల్‌లో బియాండ్ ఎస్ ఎల్‌లో సర్వీసులను తనకు ఇవ్వావలని సంభంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వచ్చే నెల రెండవ వారం నుండి రెవెన్యూ సదస్సులు జరగనున్నాయని ఇందుకు సంభంధించిన ఇనాం, ఆర్.ఎస్.ఆర్. అడంగల్ తదితర రెవెన్యూ రికార్డులను అందుబాటులో ఉంచుకొని సీనియర్ అధికారులు జాత్రగా సమాధానాలు ఇవ్వాలన్నారు. జిల్లా 112 లోకాయుక్త కేసులు ఉన్నాయని అందులో 36 రెవెన్యూ శాఖకు సంభంధించినవే ఉన్నాయని ఇదుకు సంభంధించిన రికార్డులను తాపు పరిశీలిస్తానని తెలిపారు. జాతీయ రహదారులు, రైల్వేస్, ఆర్.అండ్ బీ దారులకు అవసరమైన భూసేకరణను నిర్ణీతమైన కాల వ్యవధిలో త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డి.ఆర్.ఓ. ఎ.పద్మజ, ఆర్డీఓలు మల్లికార్జునరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, ఎం.దాసు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

# డా.కేజీ.గోవిందరెడ్డికి చిరంజీవి ట్రస్ట్ సత్కారం

**కర్నూలు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కేజీ గోవింద రెడ్డిని చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ సత్కరించింది. చిరంజీవి జన్మదిన వారోత్సవాల సందర్భంగా బుధవారం రాత్రి హైదరాబాద్ శిల్పారామంలో జరిగిన కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థల నుంచి ప్రజాసేవ చేసిన ప్రముఖులను సత్కరించారు. అందులో డాక్టర్ కేజీ గోవింద్ రెడ్డిని సినీ టీవీ నటుడు ఆర్కే సాగర్ సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కేజీ గోవిందరెడ్డి మాట్లాడుతూ చిరంజీవి స్ఫూర్తితో రక్తదానం పట్ల ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలు అపోహలు తొలగిపోయాయన్నారు. మెగాస్టార్ పిలుపుతో ప్రజలందరూ ముందుకు కదిలి రక్తదానం చేస్తున్నారన్నారు. చిరంజీవి రక్త దాన కార్యక్రమం చేపట్టక ముందు తర్వాత అని చెప్పుకునే విధంగా ప్రజల్లో రక్తదానం పట్ల భారీ మార్పు వచ్చిందన్నారు. అదేవిధంగా చిరంజీవి అవయవ దానం పట్ల కూడా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారన్నారు. చిరంజీవి పిలుపుతో యువతతో పాటు చాలామంది అవయవ దానం పట్ల ముందుకు కదిలారని డాక్టర్ కేజీ గోవింద్ రెడ్డి తెలిపారు. తాను సైతం చిరంజీవి స్ఫూర్తితో రక్తదానం పట్ల, నేత్రదానం పై, అవయవ దానం పై పనులు చేస్తున్నానన్నారు. ప్రస్తుతం అవయవ దానం పట్ల ప్రజల్లో మరింత అవగాహన రావాలని.. అవయవాలు పాడైపోయి చనిపోయే వారికి అవయవాల మార్పిడి జరగాలని డాక్టర్ గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. అదే క్రమంలో కోల్కతాలో అత్యాచారంతో మృతి చెందిన ట్రెని డాక్టర్ మౌమిత హత్యలో డ్రగ్స్ వాడకం కూడా కనపడిందన్నారు. ఈ డ్రగ్స్ వినిమయమనేది యువతరాన్ని నాశనం చేస్తుందన్నారు. డ్రగ్స్ కి వ్యతిరేకంగా చిరంజీవి యువత ముందు కదలాలని ఆయన సూచించారు. చిరంజీవి జన్మదిన సందర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న సేవా కార్యక్రమాల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చాలామంది సినీ రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.



# హాలహర్వి ఎస్ఐగా చంద్ర బాధ్యతల స్వీకరణ




**హాలహర్వి, ఆగస్టు22, ప్రభాతవార్త,** హాలహర్వి ఎస్ఐగా చంద్ర గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో హాలహర్వి ఎస్ఐగా పనిచేస్తున్న నరేంద్ర కర్నూలు వీఆర్‌కు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో తుగ్గలి మండలం జొన్నగిరి ఎస్ఐగా పనిచేస్తున్న చంద్రను జిల్లా ఎస్పీ బిదుమాధవ్ హాలహర్వి ఎస్ఐగా నియమించారు. జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు గురువారం హాలహర్వి ఎస్ఐగా చంద్ర బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచుతామన్నారు. ఎవరైనా గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, అల్లర్లు సృష్టించినా అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.

# మొక్కలను నాటడం ప్రతి ఒక్కరి సామాజిక భాధ్యత -ఎమ్మెల్యే



**పత్తికొండ,ఆగస్టు 22,ప్రభాతవార్త:** మొక్కలను నాటడం ప్రతి ఒక్కరు సామాజిక భాధ్యతగా తీసుకోవాలని పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కె.ఇ.శ్యాంకుమార్‌బాబు తెలిపారు. గురువారం స్తానిక ప్రభుత్వ ఆస్పత్రి ప్రాంగణంలో జాతీయ గ్రామీణ ఉపాధి మామీ పథకం కింద జాతీయ రాష్ట్ర స్థాయిలో చేపట్టిన తల్లి కొరకు మొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజరయ్యారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నేడు సంభవిస్తున్న ప్రకృతి వైపరిత్యాల నుండి కాపాడుకోవడం కోసం ప్రకృతి సమతుల్యతను రక్షించడం కోసం, పర్యావరణ పరిరక్షించి మన భవిషత్ తరాల కోసం మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం మన భాధ్యత అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరేశప్ప, ఫిజికల్ డైరెక్టర్ రాజేష్, క్లష్టర్ ఏ.పి.డి.పక్కీరప్ప, ఏ.పి.ఓ. వెంకటేశ్వర్లు, ఇ.సి.మహామ్మద్‌జిలాని, ప్లాంటేషన్ సూపర్‌వైజర్ రత్నం, సి.టి.ఏ.చిన్న యంకప్ప, టి.ఏ.లు గోపాలునాయక్, మహేశ్వర్, ఫీల్డ్ అసిస్టెంట్ గోపాలకృష్ణ, ఉపాధి కూలీలు, మేటీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్రాస్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కుల నీటి విడుదల



**పాములపాడు, ఆగస్టు 22, ప్రభాతవార్తః** బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి నీటి విడుదలను పెంచినట్లు ఎఈ దేవేంద్ర గురువారం తెలిపారు. పోతిరెడ్డి పాడు నుంచి శ్రీశైలం కుడిగట్టు ప్రధానకాల్వ ద్వారా బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ వద్దకు 30 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. అక్కడి నుంచి విబిఆర్‌కు వెళ్లె తెలుగంగ కాల్వకు 11 వేల క్యూసెక్కులు, జిఎన్ఎస్ఎస్‌కు 14 వేల క్యూసెక్కుల నీరు. కెసిసి ఎస్కేప్‌చానల్ కాల్వకు 5 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఆయన వివరించారు.

# నాటుసారా తయారు చేస్తే గ్రామ బహిష్కరణ



**ప్యాపిలి ఆగస్టు22(ప్రభాతవార్త):** గ్రామాలలో నాటుసారా తయారు చేస్తే గ్రామం నుండి బహిష్కరిస్తామని రాచర్ల ఎస్సై లక్ష్మణరావు హెచ్చరించారు. మండల పరిధిలోని రాచర్ల పోలీసు స్టేషన్ పరిధిలోని లక్ష్మితాండ, సీతమ్మతాండ శివారు ప్రాంతాలలో గురువారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతమ్మతాండ సమీప కొండలలో రెండు వందల లీటర్ల నాటుసారా ఊటను ద్వంసం చేసినట్లు తెలిపారు. నాటుసారా తయారు చేయడం, విక్రయించడం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అసాంఘిక కార యక్రమాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని పేర్కో న్నారు. నాటుసారా తయారీ, పేకాట, అక్రమ మద్యం విక్రయాల సమాచారాన్ని అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాటుసారా బట్టిలపై దాడులు చేసి సారా ఊటను ద్వంసం చేశామని తెలిపారు. గ్రామాలలో ఎటువంటి సమస్యలు తలెత్తినా సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఘర్షణలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. నాటుసారా తయారు, విక్రయాలు, అక్రమ మద్యం అమ్మకాలు చేసిన వారి తాటతీస్తా మని హెచ్చరించారు. ఈ దాడులలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దాడిచేసిన వైసీపీ నాయకులను గుర్తించి కేసులు నమోదు చేయాలి



**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 22, ప్రభాతవార్తః** సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్దబేరి కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 2023 ఆగష్టులో 4న అన్నమయ్య జిల్లాలో పర్యటించిన సందర్భంగా అంగళ్ళులో చంద్రబాబు నాయుడుపై దాడిచేసిన వైసీపీ నాయకులను గుర్తించి కేసులు నమోదుచేయాలని ప్రస్తుత ముఖ్యమంత్రి చ ంద్రబాబు నాయుడు టిడిపి కార్యకర్తలు నాయకులపై తప్పుడు కేసులు పెట్టిన పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కరూ ్నలు టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి కోరారు. జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరాం చిన్నబాబు, కర్నూలు టిడిపి తెలుగుయువత అధ్యక్షులు యస్ అబ్బాస్, పర్వీన్ తాజ్, దొరస్వామి నాయుడు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి వై నాగేశ్వర్‌యాదవ్, తెలుగుయువత నాయకులు రవికుమార్, పేరపోగు రాజు, కురువ పరమేష్ తదితరులతో కలిసి కర్నూలు నగరంలోని డిఐజి కార్యాలయంలో డిఐజి కొయ ప్రవీణ్ కలిసి విన్నవించారు. ఈకార్యక్రమంలో ఎల్‌వి ప్రసాద్, గట్టు తిలక్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**–ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్**



**పాములపాడు, ఆగష్టు 22, ప్రభాతవార్తః** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్ ్తంగా ఉండాలని ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ అన్నారు. గురువారం సాయంత్రం మండలంలోని వేంపెంట గ్రామంలో ఆత్మకూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్‌రెడ్డి, పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబుల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈసందర ్భంగా డిఎస్పీ మాటా ్లడుతూ సైబర్ నేరాలు, రహదారి భద్రత, మహిళలపై జరిగే నేరాలు, బాల్యవివాహాలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు పాటించాలని, పిల్ ్లలు సెల్‌ఫోన్ వాడునప్పుడు నిఘా ఉంచాలన్నారు. ఏదైనా సమస్య ఉన్నచో సంబంధిత అధికారుల దృష్టికితీసువచ్చి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. గ్రామంలో ప్రశాంత వాతావరణంలో ప్రజలందరు జీవనం సాగించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది ఖాజా, రసూల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణపై పోలీసుశాఖ ఆధ్వర్యంలో స్పేషల్ డ్రైవ్

**: ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ పర్యవేక్షణలో తనిఖీలు ముమ్మరం**
**: సబ్ డివిజన్ పరిధిలో ప్రతిరోజు ద్విచక్ర వాహనాల పై పోలీసుల ఉక్కుపాదం**
**: మైనర్ బాలురులకు ద్విచక్ర వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు**
**: ప్రతి వాహనదారుడు తప్పని సరిగ్గా లైసెన్సు, ఇన్సురేన్సు, హెల్మెంట్ ఉండాలి**
**: రోడ్డు ప్రమాదాలు నివారించండి ప్రాణాలను కాపాడుకోండి**

**ఆత్మకూరు,ఆగష్టు22,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాలు నివారించే విదంగా పోలీసుశాఖ ప్రత్యేక చొరవ తీసుకోని ప్రమాదాల నివారణపై జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణ ఆదేశాల మేరకు ద్విచక్ర వాహనాల తనిఖీలను ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ పరిధిలోని ప్రతి రోజు ద్విచక్ర వాహనాల తనిఖీలను కొనసాగించడం పోలీసులు ప్రారంభించారు. మైనర్ బాలురులకు ద్విచక్రవాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయకతప్పదని పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. సబ్ డివిజన్ పరిధిలో నూతనంగా బాద్యతలు చేపట్టిన డిఎస్పీ రామాంజి నాయక్ పర్యవేక్షణలో వాహనాల తనిఖీలను వేగవంతం చేశారు. నందికొట్కూరు సర్కిల్ పరిధిలోని మిడ్తూరు, పగిడ్యాల, బ్రహ్మణకొట్కూరు, జూపాడుబంగ్లా, నందికొట్కూరు అర్బన్ ప్రాంతాలలో ప్రధాన రహదారుల కూడలీలో వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఆత్మకూరు సర్కిల్ పరిధిలోని పాములపాడు, కొత్తపల్లి, వెలుగోడు, ఆత్మకూరు అర్బన్ ప్రాంతాలతో పాటు శ్రీశైలం, సున్నిపెంట పోలీసు స్టేషన్‌ల పరిధిలో ఎస్ఐ, సిఐలు ప్రతిరోజు వాహనాల తనిఖీలు చేపడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు లైసెన్సు, ఇన్సు రేన్సు, హెల్మెంట్ లేకపోతే కేసులు తప్పవని హెచ్చరిస్తున్నారు. అతివేగంతో చిన్న వయస్సు లోనే ద్విచక్రవాహనాలపై ప్రభుత్వ నిబందనలకు విరుద్దంగా వాహనాలు నడుపుతూ ప్రాణాలను గాలిలో దీపంలా పొగొట్టుకుంటున్నారు. వీటితో పాటు అక్రమంగా తరలి వెళ్తూన్న రేషన్ మాఫియాను అరికట్టే విదంగా పోలీసులు ద్విచక్ర వాహనాల తనిఖీలను స్పేషల్ డ్రైవ్ క్రింద లైసెన్సు లేని వాహనదారులపై కేసులు నమోదులు చేస్తున్నారు. ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విదంగా చలనాలు కట్టించడం విశేషం. ఆత్మకూరు సబ్ డివిజన్ పోలీసు అధికారి రామాంజి నాయక్ బాధ్యతలు చేపట్టిన తర్వాత డివిజన్ పరిధిలో ఆసాంఘిక శక్తులకు కొముకాస్తే అక్రమార్కుల గుండెలో గుబులు పుట్టిస్తు శాంతిభద్రతాలపై ప్రతిష్టమైన భద్రత కల్పించే విదంగా తనదైన శైలిలో పోలీసుశాఖలో ప్రజలకు సేవలు అందించే విదంగా ముందుకు వెళ్తూన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా ప్రశాంతత...

**– వైభవంగా పూజా కార్యక్రమాలు**



**గడివేముల, ఆగస్టు22, ప్రభాతవార్త;** మండలలోని గడిగరేవులలో నూతనంగా నిర్మించిన సుంకుల పరమేశ్వరి అమ్మవారి ఆలయం, శ్రీ దుర్గా భోగేశ్వర ఆర్చి నిర్మాణాలు, గంగమ్మ గుడి ప్రతిష్ట



కార్యక్రమాలను గురువారం వైభవంగా ప్రారంభించారు. పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు



నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు అని, నిత్యం పూజలు జరిగితే గ్రామాలు బాగుంటాయన్నారు. గడిగరేవుల గ్రామ సర్పంచ్ రామ్మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ గోదాప్రసాద్, జెడ్పీటీసీ సభ్యులు ఆర్.బి.చంద్రశేకర్‌రెడ్డి, గని ఆనంద్‌రెడ్డి, మేఘనాథ్‌రెడ్డి, భోగేశ్వర ఆలయ మాజీ చైర్మన్ రాచమల్లు గోపాలయ్య, హుసేన్‌బాషా, రమణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సొసైటీలో పత్రాలు అందజేయండి

**– సొసైటీ అధికారి మల్లికార్జున**

**మిడుతూరు, ఆగస్టు22, ప్రభాతవార్త;** మిడుతూరు మండలలోని పీరుసాహెబ్‌పేట సహకార సొసైటీలో ఓటు హక్కు కలిగిన వారు సంబంధిత పత్రాలను అందజేయాలని సొసైటీ అధికారి మల్లికార్జున తెలిపారు. కంప్యూట రీకరణ జరుగుతన్నం దున సొసైటీలో ఓటు హక్కు కలిగిన రైతులు తమ పొలం పాసు పుస్తకం, ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, రెండు ఫోటోలు, నామినీ యొక్క ఆధాం ార్డులు జిరాక్స్ పత్రాలు మాత్రమే అందజేయాలన్నారు. ముఖ్యంగా రైతులు ఈనెల 26వ తేదీలోగా ధ్రువపత్రాల జిరాక్స్‌లను సహకార సొసైటీలో అందజేయాలని కోరారు.



# తెలుగుయువతతో పనిచేసిన వారికి నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వండి

**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 22, ప్రభాతవార్తః** జగన్‌రెడ్డి పాలనలో తెలుగుదేశం పార్టీ నాయకులపై కేసులు పెట్టడం జైలుకు పంపడం జరిగిందని ఇందులో తెలుగు యువతకు చెందిన ఎంతోమందిపై కూడ కేసులు నమోదు అయ్యాయని అయినా జగన్ ప్రభుత్వాన్ని ధీటుగా ఎదుర్కొని చంద్రబాబునాయుడు అధికారంలోకి రావడంలో యువత కీలకపాత్ర పోషించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారికి తగిన ప్రాధాన్యత కల్పించేందుకు రానున్న రోజుల్లో ప్రభుత్వం నియమించే కార్పొరేషన్ పదవుల్లో ప్రతి నియోజకవర్గం నుండి తెలుగుయువత సభ్యులకు అవకాశం కల్పించి ప్రొత్సహించాలని కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులు పి తిక్కారెడ్డి కోరారు. గురువారం రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు, పార్టీ నాయకులు పర్వీన్‌తాజ్, దొరసా ్వమినాయుడు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, వై నాగేశ్వర్‌యాదవ్‌లతో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి రాక్షస పాలనను ఎదిరించి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో తెలుగుయువత కార్యకర్తలకు మనోధైర్యాన్నిచ్చి గత ఎన్నికల్లో పార్టీకి పనిచేసినందుకు కారొ ్యను ్మకులను చేసి పార్టీ విజయం కోసం శ్రీరామ్ చిన్నబాబు ఎంతో శ్రమించారని పేర్కొన్నారు. శ్రీరామ్ చిన్నబాబు మాట్లాడుతూ శాసన సభను గౌరవ సభగా మార్చిన తరువాతనే తిరిగి సభలో అడుగుపెడతానని చంద్రబాబు నాయుడు శాసన సభలో ప్రతిజ్ఞచేసి బయటకు వచ్చారని అందుకోసం వారు పడిన శ్రమకు పార్టీ యువత కూడ చేదోడుగా నిలిచిందని తెలిపారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్రంలోని ప్రజలను యువతను చైతన్యపర్చి ఎన్నికల్లో పార్టీ గెలుపుకై కృషిచేసేలా ముందుకు వెళ్లి సఫలీకృతమయ్యామని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు గోపినాథ్, వంశీధర్‌రెడ్డి, సురేష్, ఎస్ అబ్బాస్, కె నాగేంద్ర, గట్టు తిలక్, ఎస్ షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

